క్లుప్తంగా

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



బాధితుడికి ఫోన్ అందజేస్తున్న ఎస్సై విక్రమ్

బెజ్జూర్: పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి ఎస్సై విక్రమ్ అప్పగించారు. మండలంలోని సోమిని గ్రామానికి చెందిన లింగాల శంకరయ్య తన సెల్‌ఫోన్‌ను ఐదునెలల క్రితం పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్‌ను కనిపెట్టారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫోన్ అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

రెబ్బెనకు చేరిన రథయాత్ర



రథయాత్రకు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న సభ్యులు

రెబ్బెన: టీటీడీ ఆధ్వర్యంలో చేపట్టిన హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞ రథయాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకుంది. గంగాపూర్‌లో రథానికి వేంకటేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మన్ వెంకటేశం చారి, ఎంపీటీసీ హరిత, గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు, భక్తులకు హనుమాన్ చాలీసా పుస్తకాలు అందజేశారు. మండల కేంద్రంలో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రథానికి స్వాగతం పలికిన అనంతరం నిర్వాహకులు మాట్లాడారు. వచ్చే ఏడాది జనవరి 21న టీటీడీ, శ్రీ హనుమ దీక్షాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో పీఠాధిపతులు, సాధువులు, సద్గురువుల సమక్షంలో కోటి మందితో ఎస్వీ యూనివర్సిటీ మైదానంలో పారాయణ మహాయజ్ఞం నిర్వహిస్తామన్నారు. హిందు ఉత్సవ సమితి సభ్యులు ఆంజనేయులుగౌడ్, చిరంజీవిగౌడ్, విలాస్, వెంకటరమణశర్మ, నర్సింహా రాజు, ప్రదీప్, గోలెం తిరుపతి, కనకయ్య పాల్గొన్నారు.

అనంత పద్మనాభ కోటి దీపోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

బెజ్జూర్: మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక ఆలయ ప్రాంగణంలో అనంత పద్మనాభ కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ దీపోత్సవంలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

అంగన్‌వాడీల వంటావార్పు



సమ్మెలో భోజనం చేస్తున్న అంగన్‌వాడీలు

కౌటాల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. గురువారం వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు జీజాబాయి, మలేశ్వరి, ప్రేమలత, ప్రభావతి, జ్యోతి, శంకుంతల, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



కెరమెరిలో నిరసన చేస్తున్న అంగన్‌వాడీలు

కెరమెరి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు సమ్మె కొనసాగుతోంది. గురువారం ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు. సీఐటీయూ నాయకుడు కూటికల ఆనంద్, అనసూయ, శ్రవంతి, కవిత, గుణఅసుందరి, అయ్యాబాయి, సంగీత, బొజ్జుబాయి, లింగుబాయి, అణిత, ప్రమీల, తిరువన, గంగుబాయి, రేణుక తదితరులు ఉన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె గురువారం 18వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీ జిల్లా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు కళావతి, అనసూయ, లలిత, ప్రేమల తదితరులు పాల్గొన్నారు.

వెళ్లిరా.. గణపయ్య

- ఘనంగా నిమజ్జనం

ఆసిఫాబాద్: తొమ్మిదిరోజుల పాటు భక్తుల పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. జిల్లావ్యాప్తంగా గురువారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. బ్యాండ్ మేళాలు, డప్పుచప్పుళ్ల మధ్య యువకుల నృత్యాల మధ్య వీధుల గుండా గణేశ్ శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని వివేకానంద చౌక్, గాంధీ చౌక్, పొట్టిశ్రీరాములు చౌక్ శివకేశవ మందిర్ మీదుగా సాగింది. మహిళలు, యువతులు కోలాటాలు, దాండియా నృత్యాలు ఆకట్టుకున్నాయి. గణపతి బొప్పా మోరియా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పెద్దవాగు వద్ద లైటింగ్‌తోపాటు నిమజ్జనం చేసేందుకు గజ ఈతగాళ్లు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి వరకు నిమజ్జనం చేశారు. కాగా, గణనాథుడికి సమర్పించిన లడ్డూ, కరెన్సీ దండలకు వేలం నిర్వహించారు. బాల అయ్యప్ప గణేశ్ మండలి వద్ద లడ్డూను పట్టణానికి చెందిన తాటిపెల్లి సతీశ్ రూ.7516లకు వేలంలో దక్కించుకున్నాడు. లక్కీ డిప్‌లో కరెన్సీ దండను మార రమేశ్ సొంతం చేసుకున్నాడు. కేశవనాథ ఆలయంలో నిర్వహించిన వేలంలో లడ్డూను రూ.22,116లకు రాజేశ్వర్ మసాదే, రెండు కరెన్సీ దండల వేలంలో ఒకటిని రూ.7,100కు సింగాడె అశోక్, మరోటిని రూ.6100కు వినోద్‌మసాదే దక్కించుకున్నారు.

కెరమెరి: మండల కేంద్రంలోని యువకులు, చిన్నారులు గణేశ్ శోభాయాత్ర, ఊరేగింపు వీధుల గుండా ఘనంగా నిర్వహించారు. గణపతులను సుల్తాన్‌గూడలో, మరికొన్నింటిని సాంగ్వి పెద్దవాగులో నిమజ్జనం చేశారు. కెరమెరి పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆసిఫాబాద్‌రూరల్: గ్రామాల్లో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా మండపాల వద్ద నెలకొల్పిన గణేశ్ వద్ద ఉన్న లడ్డూను భక్తులు వేలంలో దక్కించుకున్నారు.



దహెగాం: శోభాయాత్రలో యువకుల నృత్యాలు

కౌటాల: గ్రామాల్లో గణేశ్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. శీర్షా గ్రామంలోని వినాయకుడి లడ్డూను మల్లేశ్ రూ. 37,500లకు వేలంలో సొంతం చేసుకున్నారు.

రెబ్బెన: గోలేటి,రేకులగూడలలో నెలకొల్పిన గణపయ్యలను వాగులో నిమజ్జనం చేశారు. ముందుగా డీజేలు, బ్యాండుమేళాల మధ్య శోభాయాత్రను భక్తులు కనుల పండువగా నిర్వహించారు.

దహెగాం: గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా వినాయకుని శోభాయాత్ర నిర్వహించారు. యువకులు నృత్యాలు చేశారు. సమీపంలోని వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

జైనూర్: గ్రామాల్లో గణేశ్ శోభాయాత్ర రాత్రివరకు నిర్వహించి అనంతరం వాగుల్లోనిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రాలో సిర్పూర్ (యు) మండలం పుల్లార గ్రామానికి చెందిన యాదవరావు బైక్ కూపన్ వచ్చింది. కమిటీ సభ్యులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావులు ఆయనకు బైక్ అందించారు. బీఆర్‌ఎస్ నాయకుడు మెస్రం అంబాజీ, సర్పంచి పార్వతీ లక్ష్మణ్ ఉన్నారు. కాగా, వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ ముండే అన్నదాన నిర్వహించారు.

కాగజ్‌నగర్‌టౌన్: హిందూ ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో గణనాథుల వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ హరీష్ బాబుతో పాటు సమితి అధ్యక్షుడు సిందం శ్రీనివాస్ పూజలు చేశారు. అనంతరం శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. జై గణేశా.. జై జై గణేశా నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్‌రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ శివగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: నందిగూడ శివారులోని పెద్దవాగు వద్ద గురువారం రాత్రి వినాయక నిమజ్జనాన్ని నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాలను శోభాయాత్రగా తీసుకువచ్చి పెద్దవాగులో నిమజ్జనం చేశారు. జిల్లా అడిషనల్ ఎస్పీ అచ్చేశ్వర్‌రావు, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, రూరల్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

కోయవాగు లడ్డూ ధర రూ.90,116

కోయవాగులోని నవోదయ గణేశ్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూను ఎల్లాకుల రాజు రూ.90,116కు వేలంలో దక్కించుకున్నారు.



లడ్డూ దక్కించుకున్న వారిని సన్మానిస్తూ..



కాగజ్‌నగర్‌రూరల్: పెద్దవాగు వద్ద నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ



నృత్యం చేస్తున్న యువకులు



కాగజ్‌నగర్‌లో..



గణేశ్ లడ్డూతో మల్లేశ్ కుటుంబ సభ్యులు



కాగజ్‌నగర్‌రూరల్: లడ్డూతో ఎల్లాకుల రాజు



కౌటాలలో..



రెబ్బెన: గోలేటిలో..



లడ్డూ దక్కించుకున్న రాజేశ్వర్ మసాదే



శోభాయాత్రలో చిన్నారులు



జామినిలో..



బైక్ అందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

గణనాథునికి పూజలు



భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో గణనాథులకు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆయన సతీమణి రమాదేవి గురువారం పూజలు నిర్వహించారు. శోభా యాత్రలో నిమజ్జనం కోసం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పులిహోర, సీరా ప్రసాద వితరణతోపాటు మంచినీళ్లు, శీతలపానీయాలు అందజేశారు. పండితుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగీర్ అహ్మద్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

‘మధ్యాహ్న’ కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న కార్మికులు

దహెగాం: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట మండల మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ పెరిగిన వేతనాలు ఏరియర్‌తో సహా కలిపి చెల్లించాలన్నారు. కొత్త మెనూను సవరించాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. సబ్సిడీపై గ్యాస్ ఇవ్వాలని పేర్కొన్నారు. డిమాండ్లు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. ఎండీఎం కార్మికులు లక్ష్మి, పద్మ, సుమిత్ర, పార్వతి, సరోజన, మల్లక్క పాల్గొన్నారు.

రెబ్బెన: మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షా శిబిరాన్ని సీఐటీయూ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ కార్మికులకు పెరిగిన వేతనాల చెల్లింపులకు బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. కొత్త మెనూకి అదనపు బడ్జెట్ కేటాయించాలన్నారు. గుడ్లకు అదనంగా బిల్లులు అందించాలని, భోజనాల ఏర్పాటుకు గ్యాస్‌ను పూర్తి సబ్సిడీతో ప్రభుత్వమే అందించాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాలు ఓదెలు, మధ్యాహ్న భోజన పథకం జిల్లా కార్యదర్శి మాయ పాల్గొన్నారు.

కౌటాల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. సీఐటీయూ జిల్లా నాయకుడు ముంజం శ్రీనివాస్, కార్మికులు దుర్గం లక్ష్మి, శారద, తానుబాయి, హంస, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార లావాదేవీలపై గొడవ

కాగజ్‌నగర్‌టౌన్: వ్యాపార లావాదేవీల్లో తేడాలు రావడంతో ఒకే వర్గానికి చెందిన ఇరువురు గొడవ పడి పరస్పరం దాడులకు పాల్పడ్డారు. గురువారం రాత్రి 10 గంటల సమయంలో పట్టణంలో ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో ఇస్మాయిల్, కౌన్సిలర్ మొహమ్మద్ వలీ, మొహమ్మద్ గౌస్, సద్దాంలకు స్వల్పంగా గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న డీఎస్పీ కరుణాకర్, పట్టణ సీఐ బుద్దేస్వామి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయాలైన వారిని వేర్వేరు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేర్పించారు. మరోవైపు ఆస్పత్రుల వద్ద స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అన్నదానం

ఆసిఫాబాద్: జిల్లాకేంద్రంలోని శిర్డీ సాయిమందిరంలో గురువారం గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో నారాయణ సేవ (అన్నదానం) నిర్వహించారు. ప్రతీనెల చివరి గురువారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అర్చకుడు ఇందారపు మధుకరశర్మ, సాయిశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు రమేశ్, రావుల దిలీప్, శంకర్, వినోద్, నాందేవ్, తిరుపతి, కాగజ్‌నగర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ సుమన్, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పరామర్శ

రెబ్బెన(ఆసిఫాబాద్): టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్ కొన్నిరోజుల క్రితం కాలికి గాయమై చికిత్స పొందాడు. గురువారం బెల్లంపల్లి ఏరియాకు చెందిన హైదరాబాద్‌లోని వెంకట్రావ్ నివాసంలో ఆయన్ను పరామర్శించారు. టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, చర్చల ప్రతినిధి మంగీలాల్‌లు వెంకట్రావ్ ఉన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో విప్లవ కెరటం భగత్‌సింగ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు అవుడపు ప్రణయ్ మాట్లాడుతూ భారత బానిస సంకెళ్లు విడిపించేందుకు బ్రిటిషర్ల ఉరికొయ్యకు ఊపిరి వదిలిన వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. సంఘం నాయకులు అవుడపు తరుణ్, సంజయ్, సిద్దార్థ, జశ్వంత్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: భగత్ సింగ్ 116వ జయంతిని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి టి.భీమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయికుమార్, జిల్లా నాయకులు నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీసీ యువజన సంఘం నాయకులు

కుమురం భీమ్‌కు నివాళి

కెరమెరి(ఆసిఫాబాద్): మండలంలోని జోడేఘాట్‌ను గురువారం ఆసిఫాబాద్ సివిల్ జడ్జి యువరాజా తన సతీమణితో కలిసి సందర్శించారు. భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సమాధి వద్ద పూజలు చేశారు అనంతరం భీమ్ మ్యూజియాన్ని సందర్శించారు. భీమ్ తన సహచరులతో మాట్లాడుతున్న ప్రతిమలు, గుస్సాడీలు నృత్యాలు చేస్తున్న తీరుకు మంత్రముగ్దులయ్యారు. ప్రాచీన కాలం నుంచి ఇప్పటి వరకు వాడుతున్న సంప్రదాయ ఆదివాసీల ఆభరణాలను చూశారు. చిత్రమాలికను పరిశీలించారు. ఆదివాసీ దేవతలు, పూజలు గురించి అడిగి తెలుసుకున్నారు. భీం జీవిత చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామస్తులు పెందోర్ రాజేశ్వర్, మూజియం క్యూరేటర్ ఆడా దుందేరావు, నాయకులు కుమురం మారుతి, సక్రుబాయి, ఇందుబాయి ఆయనకు స్వాగతం పలికారు.



పూలమాల వేస్తున్న యువరాజా

కొనసాగుతున్న ‘ఆశల’ సమ్మె



సమ్మె చేస్తున్న ఆశవర్కర్లు

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఆశ వర్కర్ల సమ్మె కొనసాగుతుంది. కార్యక్రమంలో ఆశ వర్కర్లు భారతి, కవిత, వాణి, లత, దేవి, రజిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: ప్రజలకు సేవలందిస్తున్న ఆశవర్కర్లను ప్రభుత్వం గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల ఓదెలు అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశవర్కర్లు చేపట్టిన దీక్షాశిబిరాన్ని గురువారం సీఐటీయూ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఆశవర్కర్లు అనిత, లలిత, సునిత, సుకన్య, రమాదేవి, భాగ్య తదితరులు పాల్గొన్నారు

కౌటాల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశల గురువారం నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని, రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆశవర్కర్లు లక్ష్మి, కాంత, సుజాత, నిర్మల, విజయ తదితరులు పాల్గొన్నారు.



పెంచికల్‌పేట్‌లో..



రెబ్బెనలో..

కెరమెరి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న ఆశవర్కర్ల సమ్మెలో భాగంగా గురువారం చెవిలో పువ్వు పెట్టి నిరసన తెలిపారు. సీఐటీయూ నాయకులు ఆనంద్, ఆశాకార్యకర్తలు అరుణా, భారతి, సావిత్రి ఉన్నారు.

పెంచికల్‌పేట్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలకు కాంగ్రెస్ నాయకుడు కోరళ్ళ కృష్ణారెడ్డి గురువారం మద్దతు తెలిపారు. సర్పంచ్ దాసరి చంద్రమౌళి, పార్టీ మండల అధ్యక్షుడు అతహాబేగ్, నాయకులు ఘనపురం బాపూజీ, బోయిరే బండు, అల్లూరి రాజు, ఇజ్రయిల్, భాస్కర్ పాల్గొన్నారు.

భగీరథ నీరు ఎప్పుడిస్తరు?

- సేవాలాల్‌సేనా జిల్లా అధ్యక్షుడు రూప్‌లాల్ రాథోడ్

కెరమెరి(ఆసిఫాబాద్): పది రోజులుగా గ్రామాలకు భగీరథ నీరు అందక పోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని, నీళ్లెప్పుడు సరఫరా చేస్తారని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు రూప్‌లాల్ రాథోడ్ అధికారులను ప్రశ్నించారు. మండలంలోని కెస్లాగూడ మిషన్ భగీరథ పంప్‌హౌస్ వద్ద గురువారం ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాపూర్, తుమ్మగూడ, అనార్‌పల్లి, కరంజివాడ, అంతాపూర్, పరంధోళి పంచాయతీలో అనేక గ్రామాలకు తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అనార్‌పల్లి సమీపంలో పైపు పగిలినా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. శివాజీ, దేవ్‌జీ, రావుజీ, రవీందర్ ఉన్నారు.



మాట్లాడుతున్న రూప్‌లాల్ రాథోడ్

పోలీస్‌స్టేషన్ తనిఖీ

జైనూర్(ఆసిఫాబాద్): ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ గురువారం జైనూర్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ మల్లేశ్, ఎస్సై సందీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ